జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

గురువారం | 31 | జూలై | 2025 | పేజీలు: 14



## ఏపీ లిక్కర్ కుంభకోణం కేసులో

# సంచలనం

### శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫామ్ హౌస్ లో తెల్లవారుజామున ఏపీ సిట్ అధికారులు తనిఖీలు

**12 అట్ట పెట్టలలో 11 కోట్ల నగదు స్వాధీనం**

**నగదు స్వాధీనం చేసుకున్న ఏపీ సిట్ పోలీసులు**

**సులోచన ఫామ్ హౌస్ ఇన్చార్జి వినయ్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న సిట్ పోలీసులు**



**రాజేంద్రనగర్, జూలై 30 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది బుధవారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం గ్రామంలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో ..మిగతా 2లో



# ప్రతి ఒక్కరు ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలి

### ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**సీడ్ బాల్ తయారీ పురాతన కాలం నాటిది**

**గుమ్మడివల్లి ఫారెస్ట్ ఏరియాలో సీడ్ బాల్స్ వేసే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**



**మహేశ్వరం, జులై 30,(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరు ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, విద్యార్థులకు విద్యార్థి దశ నుండే పర్యావరణ సంరక్షణపై, పచ్చదనం ..మిగతా 2లో




# లక్ష్యాలను సాధించడానికి అంకిత భావంతో పని చేయాలి

### వంద శాతం లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

**మహేశ్వరం, కలెక్టరేట్, జులై 30, (ప్రజా జ్యోతి):** రుణ పంపిణీలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిగా సాధించడానికి అంకిత భావంతో పని చేయాలని, తద్వారా ఆయా వర్గాల అభ్యున్నతికి దోహదపడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి బ్యాంకు నియంత్రణ అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పంట రుణ లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించడానికి, రుణ వితరణ లక్ష్యాన్ని అధిగమించడానికి, కొన్ని బ్యాంకులు తమ లక్ష్యాలను ఎందుకు అధిగమించ లేదో తెలియజేయడానికి బ్యాంకర్లు చొరవ తీసుకోవాలని అన్నారు. ఆయా రంగాలలోని అనేక బ్యాంకులు లక్ష్యాల ప్రకారం రుణాలు అందిస్తున్నప్పటికీ, కొన్ని బ్యాంకులు వెనుకబడి ఉన్నాయని ఆయన అన్నారు. బ్యాంకర్లు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి వంద శాతం లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు అందుబాటులో ఉన్న రుణ సౌకర్యాల గురించి వారికి అవగాహన కల్పించడం ద్వారా ఆసక్తి గల మరియు అర్హత కలిగిన విద్యార్థులకు విద్యా రుణాలు అందించడానికి చొరవ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అదే విధంగా వివిధ వర్గాల అభ్యున్నతి మరియు ఆర్థిక పురోగతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల కింద బ్యాంకర్లు ..మిగతా 2లో

## లక్ష్యాలను సాధించడానికి అంకిత భావంతో పని చేయాలి




**మొదటి పేజీ తరువాయి...**
రుణాలు మంజూరు చేసి మద్దతు అందించాలని అన్నారు.వీధి వ్యాపారులకు సూక్ష్మ రుణాలు త్వరగా మంజూరు చేయాలని, తద్వారా వారు వ్యాపార లావాదేవీలు నిర్వహించడానికి ఆర్థిక సహాయం అందించ వచ్చని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలకు అవసరమైన రుణాలు అందించాలని, ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వికలాంగులు ఉన్న గ్రూపులకు బ్యాంకు ఖాతాలు తెరిచి రుణ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు వ్యవసాయ శాఖ, ఇతర పశుసంవర్ధక, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఇతర శాఖల సమన్వయంతో స్వయం ఉపాధిలో సహాయం చేయడానికి సకాలంలో రుణాలు అందించాలని ఆయన సూచించారు. రుణగ్రహీతలు యూనిట్లు స్థాపించారా లేదా మరియు వారి అభివృద్ధిని నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను కోరారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలను పూర్తిగా పంపిణీ చేయాలని మరియు సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయరాదని సూచించారు. తదుపరి సమావేశం నాటికి లక్ష్యాన్ని అధిగమించకపోతే వ్యవసాయేతర రుణాలలో తక్కువ రుణ సౌకర్యాలు అందించిన బ్యాంకులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎల్‌డిఎం సుశీల్ కుమార్, ఆర్‌బిఐ రెహమాన్, నాబార్డ్ ఏజిఎం అఖిల్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి, బ్యాంకు నియంత్రణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ప్రకృతి పరిరక్షణకు
# కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**
వలన కలిగే ప్రయోజనాల పై అవగాహన కలిగించాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖసూచించారు. బుధవారం టీవీ 9 ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని గుమ్మడివల్లి ఫారెస్ట్ ఏరియాలో సీడ్ బాల్స్ వేసే కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని సీడ్ బాల్స్ వేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీడ్ బాల్ తయారీ పురాతన కాలం నాటిదని, జపాన్ లో సీడ్ బాల్ తయారీ విధానం ఉండేదని, విత్తన బంతులను బంక మట్టి, కంపోస్ట్ వంటి వాటితో కలిపి బంతులుగా తయారు చేస్తారని, అడవులలోని ఖాళీ ప్రదేశాలలో మనుషులు, వాహనాలు వెళ్లని ప్రాంతాల్లో ఈ విత్తన బంతులను విసిరితే చాలు వాటిలో ఉన్న విత్తనాలు మొలకెత్తుతాయని అన్నారు. ఇది సహజంగామొక్కలు పెరిగేలా చేస్తుందని, రసాయన ఎరువులు వాడాల్సిన అవసరం





ఉండదు,వాటికవే మొక్కలు మొలకెత్తుతాయని తెలిపారు. స్థానిక విత్తనాలు, బంకమట్టి,కంపోస్ట్ మిశ్రమంతో తయారు చేయబడిన విత్తన బంతులను (సీడ్ బాల్స్) బహిరంగ లేదా బంజరు ప్రాంతాలలో వేయడానికి రూపొందించడం జరిగిందని తెలిపారు.విరివిగా చెట్లను నాటడం వలన అడవిని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. రాష్ట్రమంతట పచ్చదనం పెంపొం దించేలా ప్రతి ఒక్కరూ చెట్లను నాటలని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా మనల్ని మనం రక్షించుకోవడం జరుగుతుందని, జీవవైవిధ్యాన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా వర్షాలు సకాలంలో కురుస్తాయని, వంద శాతం మొక్కలు నాటేందుకు కృషి చేయాలని,భౌగోళిక పరిస్థితి మెరుగుపడే విధంగా రాష్ట్రమంతా విరివిగా వనాలను పెంచాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని, మీ పిల్లల్లాగే నాటిన మొక్కలను సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్, మహేశ్వర మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్,ఏనుగు జంగారెడ్డి,పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను భాగస్వాములను,చేయడం ఎంతో సంతోషంగా ఉందని, పిల్లలకు చిన్నతనం నుండే ప్రకృతి పట్ల, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగించాలని తెలిపారు. ఇది చాలా మంచి కార్యక్రమమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఓపెన్ ఫారెస్ట్‌లో చెట్లను నాటడం కష్టంగా మారినప్పుడు ఈ సీడ్ బాల్ (విత్తన బంతులు) కార్యక్రమం బాగా పని చేస్తుందన్నారు.పర్యావరణానికి మేలు చేసే ఇలాంటి కార్యక్రమాలు అవసరం అని ఇలాంటి కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం మంత్రి విద్యార్థులతో, స్థానిక ప్రజా ప్రతినిధులతో, అధికారులతో కలిసి విత్తన బంతులను గుమ్మడివల్లి ఫారెస్ట్ ఏరియాలో వేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట చీఫ్ కనసర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రియాంక వర్గీస్, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్,ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, సంబంధిత అధికారులు బొక్క జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ లిక్కర్ కుంభకోణం కేసులో సంచలనం

**మొదటి పేజీ తరువాయి...**
ఏపీ సిట్ అధికారులు ముమ్మరంగా నిర్వహించారు. సులోచన ఫామ్ హౌస్ లో నిర్వహించిన సోదాల్లో 12 అట్టపెట్టెల్లో దాచిన 11 కోట్ల నగదును ఏపీ సిట్ పోలీసులు సీజ్ చేశారు. లిక్కర్ స్కీమ్ కేసులో %ూ%1 నిందితుడైన రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు తాను ఆ డబ్బును దాచిఉంచినట్లు వరుణ్ తెలిపాడని సిట్ అధికారులు పేర్కొన్నారు. వరుణ్, చాణిక్య కలిసి ఆ నగదును దాచినట్లు అంగీకరించారని తెలిపారు. రాజ్ కేసిరెడ్డి, చాణిక్య ఇచ్చిన ఆదేశాల మేరకు 2024 జూన్ లో విజయ్ సహకారంతో వరుణ్ 11 కోట్ల నగదు ఉన్న 12 అట్టపెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో శంషాబాద్ మండలం కాచారంలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజి ముందు వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ తీగల






విజేందర్ రెడ్డి ఫార్మ్ హౌస్ తీగల బాల్ రెడ్డి పేరుతో ఉన్న సులోచన ఫామ్ హౌస్ లో దాచి పెట్టినట్లు సిట్ విచారణలో తెలిపాడు. లిక్కర్ స్కాం కు సంబంధించిన డబ్బులను వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ విజయేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి లు రిసీవ్ చేసుకుంటారని దీనికి ఫామ్ హౌస్ ఇన్చార్జిగా వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీలో అడ్మిషన్ ఇంచార్జిగా పనిచేస్తున్న వినయ్ రెడ్డి ఫామ్ హౌస్ ఇన్చార్జిగా పూర్తిగా విధులు నిర్వహిస్తుంటాడన్నారు.

కాగా తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన ఏపీ లిక్కర్స్ గమ్ కేసులో సుమారు 3500 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు గుర్తించింది జరగ ఇప్పటికే పలువురు కీలక నేతలు వైసిపికి చెందిన నేతలు అరెస్టు చేశారు.

సులోచన ఫామ్ హౌస్ లో స్వాధీనం చేసుకున్న 11 కోట్ల దంపింగ్ ఉన్న గెస్ట్ హౌస్ ఇన్చార్జి వినయ్ రెడ్డిని ఏపీసీ పోలీసులు అరెస్టు చేశారని, ఇది తెలుసుకున్న వెంపడే వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ నిర్వాహకులు విజయేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తుంది.



# వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ గుర్తింపు రద్దు చేయాలి

**ఏబీవీపీ రాష్ట్ర ఎస్ఎఫ్డి కో కన్వీనర్ కోటి ప్రదీప్**

**వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ ముట్టడించిన ఏబీవీపీ నాయకులు**

**కాలేజీ బోర్డు తొలగింపు కాలేజీ ముందు ధర్నా**

రాజేంద్రనగర్, జూలై 30 (ప్రజా జ్యోతి) వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ గుర్తింపు రద్దు చేయాలని ఏబీవీపీ రాష్ట్ర ఎస్ఎఫ్డి కో కన్వీనర్ కోటి ప్రదీప్ డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో







లిక్కర్ కుంభకోణంకు సంబంధించిన 11 కోట్ల డబ్బులు వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల సంబంధించిన సులోచన ఫామ్ హౌస్ లో లభించడంతో దాన్ని నిరసిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం వద్ద ఉన్న వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కళాశాల ముట్టడించి బోర్డు తొలగించి ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక విద్యా సంస్థను నడుపుతూ లిక్కర్ కుంభకోణంలో సంబంధం ఉన్న వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యం ఉపేందర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి పేర్లను చార్జి సీట్లో ఆంధ్ర ప్రదేశ్ సిట్ నమోదు చేయడంతో దానిలో భాగంగానే లిక్కర్ కుంభకాణానికి సంబంధించిన డబ్బులు వర్తమానం ఇంజనీరింగ్ కళాశాల ముందు ఉన్న సులోచన ఫామ్ హౌస్ లో ఉన్నాయని పక్క సమాచారంతో దాడులు నిర్వహించి 11 కోట్ల రూపాయల నిధులను ఏపీ సీట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంటే విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే కళాశాల యాజమాన్యమే ఇలా లిక్కర్ కుంభకోణం లో ఇరుక్కుంటే విద్యార్థులకు ఎలాంటి మెసేజ్ ఇస్తున్నట్లున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాలేజీ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో మరోసారి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు.



# సొంత వ్యాపారంతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**జై భవాని మాత రెస్టారెంట్ ప్రారంభోత్సవం**

**ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

నందిగామ, జూలై 30(ప్రజాజ్యోతి): ఆర్థికంగా ఎదగాలంటే సొంత వ్యాపారంతోనే సాధ్యమని సొంత వ్యాపారంలో మెలకువలు నేర్చుకొని సొంతంగా ఏ వ్యాపారం చేసిన ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. నందిగామ మండలం మొదల్లగూడ గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ సునీత కృష్ణయ్య గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన జై భవాని మాత రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఎసిస్ చైర్మన్ అశోక్,మాజీ పిఎసిస్ చైర్మన్ విట్టల్,మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కట్న మాధవి రవీందర్,మాజీ సర్పంచ్ లు బీఆర్ఎస్ నాయకులు జెట్టా కుమా ర్బండి రాజు,అడ్డు అజాజ్,దామోదర్ రెడ్డి, షఫీ,అబ్బాస్,శ్రీను,బండి మల్లేష్,కుమారి క్రిష్ణయ్య, మొయినోదిన్,రమేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, రాంచంద్రయ్య,ఆంజనేయులు గౌడ్, ప్రభు,శివా చారి,విక్రమ్ రెడ్డి,గుట్ట రాజు శ్రీనివాస్ రెడ్డి,చెరుకు శివా, సుధీర్, మురళిగౌడ్,అన్వారీ రాజు, శేఖర్ గౌడ్, శ్రీధర్ గౌడ్,మధు, పి ఎన్ గౌడ్, రాజు, మనోహర్,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహంకాళినగర్‌లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి, జులై 30 (ప్రజా జ్యోతి) : శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్ లో రెండు వీదులలో సీసీ రోడ్ల నిర్మాణం చాలా కాలం నుండి పెండింగులో ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకు వచ్చారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మహంకాళి నగర్ కాలనీ లో పర్యటించి సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఇప్పటికే నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరునిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెట్టి కాలనీని పచ్చని వనంలా సుందరంగా మార్చుకోవాలని కాలనీ వాసులకు తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, సంతోష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తి ప్రపత్తుల నడుమ శ్రీ బదరీ నారాయణ స్వామి వారి 71వ తిరునక్షత్ర మహోత్సవం, అష్టాక్షరి మహా యజ్ఞం





సికింద్రాబాద్/ కంటోన్మెంట్, జూలై 30 (ప్రజాజ్యోతి) : శ్రీ బదరీ నారాయణ స్వామి వారి 71వ తిరునక్షత్ర మహోత్సవం, అష్టాక్షరి మహా యజ్ఞం భక్తి ప్రపత్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. సికింద్రాబాద్ జనరల్ బజార్లోని శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో శ్రీబదరీ నారాయణ తిరు నక్షత్ర భక్త బృందం అధ్వర్యంలో మూడు రోజుల పాటు ఎంతో నిష్ఠగా వేదమం త్రాల నడుమ నిర్వహించిన శ్రీ బదరీ నారాయణ స్వామి వారి 71వ తిరునక్షత్ర మహోత్సవం, అష్టాక్షరి మహా యజ్ఞం బుధవారం పూర్ణాహుతితో ముగిసింది. ఈ సందర్భంగా భక్త బృందం అధ్యక్షులు బొజ్జా నరేష్, కార్యదర్శి మంచికంటి ప్రకాష్, కోశాధికారి జెక్కాని సంతోష్, ఉపాధ్యక్షులు జెక్కాని శ్రీమన్నారాయణ, జెక్కాని శ్రీనివాసు హోమానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాటే చేశారు. కాగ ఈ పూర్ణాహుతికి వైటిడి స్వర్ణగిరి దేవస్థాన వ్యవస్థాపకులు మానేపల్లి రామారావు, లక్ష్మీనారాయణ దేవస్థాన ఆలయ అనువంశిక ధర్మకర్త గుమిడెల్లి రవిందర్, సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు గో పాలపురం ప్రకాష్ ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కరాచారిలతో పాటు పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొని అనంతరం నిర్వహించిన గోష్ఠిలో తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆత్మీయ ఆహ్వానం.



కుత్బుల్లాపూర్ జూలై 30 (ప్రజా జ్యోతి) పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్, జూలై 30 (ప్రజా జ్యోతి)** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా ఇలాంటి నాణ్యత లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైలార్దేవుపల్లి డివిజన్ ను గ్రేటర్ హైదరాబాద్ లోని అన్ని రంగాలలో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే బస్తివాసులు తన దృష్టికి తీసుకుని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ఎండబ్లుఎస్ సూపర్ వైజర్ లోక్ నాథ్, వాటర్ వర్క్ రఘు నాయక్, బిజెపి డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్, రమేష్ రెడ్డి, వెంకటరమణ గుప్తా, సంతు గౌడ్, నరసింహ, మధుసూదన్ రెడ్డి, రావుల భాస్కర్, చింటూ రెడ్డి, శేఖర్ బబ్లూ, శ్రీనివాస్ రెడ్డి, మురలీధర్ రెడ్డి, మజర్ భాయ్,గోపాల్ నాయక్, రమేష్ రెడ్డి, కుర్మయ్య, అనిల్ ముదిరాజ్, నిశాంత్, శశిధర్ రెడ్డి, శంకర్, బాలకృష్ణ, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గొంగుల అంజలి యాదవ్ నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు



**కుత్బుల్లాపూర్ జూలై 30(ప్రజా జ్యోతి)** నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్యం శ్రీరంగం చేతుల మిదాగా ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా అవిజె జేమ్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎండి లాయక్, సోమన్న శ్రీధర్ రెడ్డి,ఎండీ జాకీర్, సంతోష్ ముదిరాజ్, మరియు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ నేత అబ్దు బక్కర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఇంచార్జి హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 30 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సూరారం యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దు బక్కర్ పుట్టిన రోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారి సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నన్నారు. అనంతరం హన్మంతన్న శాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ సంజీవ రెడ్డి, 129 డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ ,131 డివిజన్ అధ్యక్షులు ఎండీ జాకీర్, ఎండీ అంజాద్, రహీమ్ ఖాన్, గురువా రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కర్కనాగరాజును అభినందించిన తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల



**బాలానగర్, జులై 30 (ప్రజా జ్యోతి) :** ఇటీవల అనెలిప్ గ్రూప్ నుండి సోషల్ సర్వీస్ కేటగిరీ లో కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ కు చెందిన కర్కనాగరాజు బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల ని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం డాక్టర్ గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవాలందించిన పలువురు ప్రముఖులకు అవార్డు అందజేయగా కార్మిక నాయకులు, పిజెఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్కనాగరాజు కు బ్రాండ్ ఆఫ్ ఇండియా అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తను చేసిన సామాజిక సేవలను గుర్తించి తెలంగాణా రాష్ట్రం నుంచి అవార్డుకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయం అని వారు తెలిపారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. తను చేసిన సేవలకు తగిన గుర్తింపు అవార్డు రూపంలో వచ్చిందని ముందు ముందు అనేక అవార్డులు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు వినయ్ కుమార్, కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్, కార్యదర్శి ప్రభుదాస్, అప్పలరాజు, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు శాతారీ వినయకుమార్, ఖైరతాబాద్ అధ్యక్షులు సునీల్ కుమార్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### స్పోర్ట్స్ చైర్మన్ కి అభినందనలు తెలిపిన హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి,జూలై 30 (ప్రజాజ్యోతి):** హాకీ అకాడమీ ని రంగారెడ్డి జిల్లాకు కేటాయించడం పట్ల హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. ఈ మేరకు భుధవరం హాకీ అధ్యక్షుడు కొండ విజయ్,జిల్లా ప్రతినిధులు కలసి హాకీ స్టిక్ అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. హాకీ జిల్లా అకాడమీని గచ్చిబౌలి స్టేడియం లో ఏర్పాటు చేయడం తో జిల్లాలో హాకీ మరింత పటిష్టం కావడం ఖాయమని తెలిపారు. తమ ప్రభుత్వం క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తుందని శివసేన రెడ్డి తెలిపారు. అకాడమీకి 24 బాయ్స్, 24 గర్ల్స్ ఎంపిక చేసినట్లు తెలిపారు. హాకీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని, హాకీ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించాలని కొండ విజయ్ కోరారు. ఈ ఈ కార్యక్రమలో హాకీ రంగారెడ్డి సెక్రటరీ కె భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ పాండు రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవుపల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

## కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, జూలై 30 (ప్రజా జ్యోతి) మైలార్దేవుపల్లి డివిజన్ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవుపల్లి డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పనులను అవసరం ఉన్న చోట అంచనా వేసిన దాదాపు 250.05 లక్షల రూపాయల విలువగల సిసి రోడ్డు పనులను, డివిజన్ పరిధిలోని పెండింగ్ లో ఉన్న రోడ్డుల గురించి త్వరగా






మంజూరు అయ్యే విధంగా చూడాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న ను బుధవారం మైయ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మైలార్దేవుపల్లి డివిజన్ లోనిప్రజలు సరైనోడు రోడ్డు వ్యవస్థ లేనందున ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పర్యటనలో భాగంగా వీక్షించిన పలు పనులను డివిజన్ పరిధిలోని పనుల అంచనా వేసిన ప్రొఫైల్ పనులను త్వరగా ప్రారంభించే విధంగా చూడాలని జోనల్ కమిషనర్ ను వివరించడం జరిగిందన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరగా పనులను మంజూరయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

# బీరప్ప దేవాలయంలో విగ్రహాల ప్రతిష్టాపన.



సికింద్రాబాద్ జులై 30 (ప్రజా జ్యోతి) కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 3వ వార్డులోని అన్నా నగర్ చౌరస్తాలోని శ్రీ బీరప్ప దేవాలయంలో విగ్రహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప,అక్క మహంకాళీ దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపనకు కురుమ సంఘం ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన హెూమం,పూజా కార్యక్రమాలలో పాల్గొని దేవతామూర్తులను దర్శించుకుని ప్రజలంతా ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని పూజించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,ముప్పిడి గోపాల్,టిఎన్ శ్రీనివాస్,కురుమ సంఘం పెద్దలు కుంటయ్య,బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి కృష్ణారెడ్డి,ఉడత మహేష్,రాజేష్ యాదవ్,మురళీ,రవి తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన రోడ్లకు మరమ్మతులు.



సికింద్రాబాద్ జులై 30 (ప్రజాజ్యోతి)ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్1లో వర్షాకాలం కారణంగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రోడ్లు పాడైపోయాయి.స్థానిక కాలనీవాసుల ఫిర్యాదుల మేరకు స్పందించిన కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ బుధవారం సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రోడ్లకు మరమ్మత్తుల పనులు చేయించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్,నాయకులు బుర్రి యాదగిరి,చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పేదల వైద్య సేవలకు సహకారం



## సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై 30 (ప్రజాజ్యోతి) సికింద్రాబాద్ లోని తుకారం గేట్ కు చెందిన మక్కల లక్ష్మన్,లాలాపేట కు చెందిన షేఖ్ బషీర్,సితాఫలమండి కి చెందిన మానేపల్లి సిద్దార్థ్,ఉమ్మడి కమల లు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వారి వైద్య ఖర్చుల నిమిత్తం 6 లక్షల 80వేల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాలను సితాఫలమండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతు నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని అన్నారు.ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు

# టి అర్ టి క్వార్టర్ లో పర్యటించిన కార్పొరేటర్...



సికింద్రాబాద్ /కంటోన్మెంట్ జులై 30 (ప్రజాజ్యోతి) టి అర్ టి క్వార్టర్ లోనీ ఒక ఇంటిలో సివరేజి లైన్ సమస్య నెలకొందని కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు.సమస్యను పరిశీలించిన అనంతరం టెక్నికల్ గా ఆ పైప్ లైన్ మార్చడం కుదరదని ఆ ఇంటి వారికి తెలియజేశారు.నూతన లైన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .అనంతరం కార్పొరేటర్ స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వారు సీసీ రోడ్ మంజూరు చేయాలని కోరగా, మంచినీటి పైపులైన్ పనులు ఉన్నాయని ఆ పనులు పూర్తి కాగానే సీసీ రోడ్ పనులు చేపడతామని స్థానికులకు ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్,నాయకులు శేఖర్,ఖలీం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు

### ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్ జులై 30 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు.సికింద్రాబాద్ తొమ్మిదో రేషన్ సర్కిల్ పౌర సరఫరాల అధికారి శ్రీమతి చాముండేశ్వరి నేతృత్వంలోని పౌరసరఫరాల అధికారుల బృందం బుధవారం సితాఫలమండీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పౌర సరఫరాల విభాగం కార్యకలాపాలను సమీక్షించారు.కొత్త కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని,అర్హులకు కార్డులు జారీ చేయాలని ఆదేశించారు.నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందేలా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఉమ్మడి జిల్లాల ఇంచార్జీల మీటింగ్ లో పాల్గొన్న రాష్ట్ర టీయూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి



**మహేశ్వరం, జులై 30,(ప్రజా జ్యోతి)** ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జరిగిన ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్జీల మీటింగ్ లో తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పి. విశ్వనాథన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్, టీపీసీసీ జనరల్ సెక్రెట్రీలు పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు

# శ్రీ చైతన్య నిరంతర కృషి



### శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ వెల్లడి

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 30 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం విద్యార్థులకు అవగాహన కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై ఉన్న నమ్మకాన్ని రెట్టింపు చేసేలా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడం ఇందుకు నిదర్శనం. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం శక్తి వంచన లేకుండా కృషి చేస్తోంది.నమ్మకాన్నిదేశ భవిష్యత్తును దిశా నిర్దేశం చేసేది నేటి విద్యార్థులైన రేపటి భావి భారత పౌరులేనని, సాహసోపేతమైన నిర్ణయాలను అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చడంలో సఫలీ కృతమైన వ్యక్తులే గొప్ప నాయకులుగా రాణిస్తారని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. బుధవారం తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీమతి శమంతకమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్వెస్టిట్యూర్ సెర్మని కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు ఎన్నికలు బ్యాలెట్ రూపంలో నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఏజీఎం సతీష్ చేతులమీదుగా బ్యాడ్జీలు బహుమతిగా అందజేశారు. శ్రీ చైతన్య పాఠశాలలో హెడ్ బాయ్ స్కూల్ హెడ్ గర్ల్ తోపాటుగా క్రీడా సాంస్కృతిక ప్రతినిధులుగా గెలుపొందిన వారికి వారి బాధ్యతలను గుర్తుచేస్తూ వారి వారి బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలంటూ ఆయన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏదైనా ఒక సమస్యకు పరిష్కారం దొరకాలంటే సమర్థవంతమైన నాయకత్వం అవసరమని,

చదువు తోపాటు ఒక విద్యార్థులు సమాజంపై అవగాహన పెంపొందించుటకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్.ఐ.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాల పట్ల అవగాహన కలిగిస్తే దేశ భవిష్యత్తుకు బలమైన నాయకత్వం లభించి ప్రజాస్వామ్య మనుగడ పరిణతి చెందుతుందన్నారు. అనంతరం తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శమంతకమణి మాట్లాడుతూ ఒక దేశమైన ఒక రాష్ట్రమైన అభివృద్ధి పథంలో పయనించాలంటే బలమైన నాయకత్వం అవసరమన్నారు.నాయకత్వ లక్షణాలు ఒక్క రోజుతో అలవడవని అకుంఠిత దీక్షతో నిరంతర సాధనతో అది సాధ్యపడుతుందన్నారు.

ఈ కార్యక్రమానికి ముందు విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం. సతీష్, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి శమంతకమణి, హై స్కూల్ కోఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ కోఆర్డినేటర్ కామేశ్వరి, డీన్ నవి, శ్రీ చైతన్య పాఠశాల ఏవో శేఖర్, జోనల్ పెట్ అయోధ్య, పెట్ అద్భుత్ కుమార్,శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చిక్కుడు గుండాలు
### తహసిల్దార్ కార్యాలయ అధికారికి వినతి అందజేత
### దీనావస్థలో రాష్ట్రం కోసం పాటుపడిన ఉద్యమకారులు
### ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ఆందోళన బాట పడతాం



**యాచారం, జూలై 30 (ప్రజాజ్యోతి):** ఉద్యమకారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నా కాంగ్రెస్ పార్టీ గెలుపులో తెలంగాణ ఉద్యమకారులు ముఖ్యపాత్రను పోషించారని తెలంగాణ ఉద్యమకారుడు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు అన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో అధికారులకు తెలంగాణ ఉద్యమ ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారులు వినతి అందజేశారు. అనంతరం చిక్కుడు గుండాలు మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలను ఇస్తామని, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని హామీని నెరవేర్చడంలో ప్రభుత్వంవిఫలమైందన్నారు. ఇప్పటికైన ఇచ్చిన హామీని నెరవేర్చి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం సిద్ధించాలని నాడు కొనసాగిన ఉద్యమంలో ఉద్యమకారులను ఎన్ని నిర్బంధాలు విధించిన వాటన్నిటికి దీటుగా ఎదురొడ్డి పోరాటాలలో పాల్గొనడం వల్లే నేడు రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రం కోసం పాటుపడిన ఉద్యమకారులు నేడు దీనావస్థలో ఉన్నారని అన్నారు. మహత్తర రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర వెలకట్టలేనిదని ప్రభుత్వం గుర్తించి ఇచ్చిన హామీలను అమలు చేసి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ఆందోళన బాట పడతామన్నారు. కార్యక్రమలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగే విష్ణువర్ధన్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, దక్షిణ తెలంగాణ కన్వీనర్ దుగ్గాని శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌బిలో ముగిసిన వర్క్ షాప్



సర్టిఫికెట్లు ప్రదానం చేసిన డైరెక్టర్ వెంకట్ రెడ్డి

**శేరిలింగంపల్లి,జూలై 30 (ప్రజాజ్యోతి):** దూలపల్లి లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ బయోడై వర్సిటీ సెంటర్లో క్వాలిటీ ప్లాంటింగ్ మెటీరియల్ ప్రొడక్షన్ ఇన్ ఫారెస్ట్ నర్సరీ అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ బుధవారంతో ముగిసింది. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరా న్మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ (ఎం ఓ ఈ ఎఫ్ సి సి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఐ ఎఫ్ బి డైరెక్టర్ ఇ.వెంకట్ రెడ్డి(ఐఎఫ్ఎస్) సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎంతోకాలంగా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు సైతం తమ శిక్షణ తరగతుల్లో పాల్గొని అటవీ జాతి మొక్కలపై పూర్తి అవగాహన పెంచుకుంటున్నారన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన రైతులు తాము సొంతంగా నర్సరీలు ఏర్పాటు చేసుకొని నాణ్యమైన అటవీ జాతి మొక్కల ను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కాగితం ,ఫర్నిచర్, ప్లైవుడ్ పరిశ్రమలకు కలప అవసరం చాలా ఉందని ఇందుకోసం అత్యంత వేగంగా పెరిగే కలప జాతులను తాము ప్రోత్సహిస్తు న్నామన్నారు.ప్రస్తుతం ఉన్న అవసరాలకు ఐదు శాతం కూడా అడవుల నుంచి కలప అందడం లేదని కేవలం ఆగ్రో ఫారెస్ట్రీ మాత్రమే ఈ అవస రాన్ని తీర్చగలుగుతుందన్నారు.నేడు హర్యానా పంజాబ్ వంటి రాష్ట్రాలు కేవలం ఆగ్రో ఫారెస్ట్ ద్వారానే దేశం యొక్క అవసరాలను తీరుస్తున్న విషయాన్ని మన రైతులు గమనించాలన్నారు. తెలంగాణ భూములు అటవీ జాతి మొక్కలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని, రైతులు ముందుకు వస్తే ఇక్కడే కలప ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు అవుతాయన్నారు. ఈ సందర్భంగా శిక్షణ అందుకున్న రైతులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ అటవీ జాతులు, పండ్ల మొక్కల పెంపకంలో తాము పొందిన శిక్షణ అత్యంత విలువైనదని హర్షం వ్యక్తం చేశారు.

ఈ రంగంలో పనిచేస్తున్న సీనియర్ సైంటిస్టులతో తమకు శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు నర్సరీ నిర్వహణ అంటు మొక్కల తయారీ, చీడపీడల నివారణ వంటి అంశాలపై అత్యుత్తమ శిక్షణను అందించారన్నారు. తమ వద్ద ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా భోజన వసతులతో పాటు ప్రయాణ చార్జీలు సైతం అందించారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సైంటిస్టులు డాక్టర్ స్వప్నెందు పట్నాయక్,డాక్టర్ పంకజ్ సింగ్,డాక్టర్ కే.శివ ప్రసాద్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం

## కార్పొరేటర్ వి పూజిత జగదీశ్వర్ గౌడ్



**హఫీజ్పేట్ జులై 30,(ప్రజా జ్యోతి)** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లక్ష్మి గణపతి దేవాలయం ప్రాంగణం విద్యావాణి పాఠశాల నందు చెప్పటాల్సిన అభివృద్ధి పనులపై స్థానిక డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్, జిహెచ్ఎంసీ అధికా రులు,స్థానిక కాలనీ ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇంచార్జ్ మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు నేతృత్వంలో ముందుకు సాగుతున్నామని,తమ దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన మౌలికవసతుల కల్పన కోసం కృషి చేస్తామని,అభివృద్ధే ధ్యేయంగా ముందుకుసాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మోసిన్,ధర్మారావు,సురేష్ గౌడ్,రాములు,కృష్ణ,ప్రసాద్,వెంకటేష్,అనంత్ రామ్,శ్రీనివాస్,రాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవతో నాయకులకు గుర్తింపు

## బాచుపల్లిలో సుదర్శన్ చారి విగ్రహా ఆవిష్కరణ పాల్గొన్న

## మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, జులై 30,(ప్రజా జ్యోతి)** కందుకూర్ మండలం బాచుపల్లిలో మాజీ సర్పంచ్ సుదర్శన్ చారి విగ్రహావిష్కరణలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. గత ఏడాది అనారోగ్యంతో మరణించిన సుదర్శన్ చారి బాచుపల్లి గ్రామానికి ఏనలేని సేవ చేశారని ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కేఎల్ఆర్ కొనియాడారు. నేటి యువతరం రాజకీయ నాయకులు ఆయన స్ఫూర్తిగా పని చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు.సుదర్శన్ చారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళ్లల అందుబాటులో ఉండి ఏ సహాయం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిచ్చెన్న తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కందుకూర్ మండల నాయకులు సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు

# కట్ట గోవర్ధన్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జులై 30,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టీఎస్ఆర్ నగర్ నివాసి స్వర్గీయ కట్ట గోవర్ధన్ రెడ్డి ఇటీవల పరమపదించగా నేడు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, జనరల్ సెక్రటరీ శీను నాయక్, మాజీ కార్పొరేటర్ రాజ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, 28 డివిజన్ అధ్యక్షుడు నారిన బలరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వరుస దేవాలయాల దొంగతనాలను చేదించిన చందానగర్ పోలీసులు

**శేరిలింగంపల్లి,జూలై 30 (ప్రజాజ్యోతి):** దేవాలయాలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగల ముఠాను చందానగర్ పోలీసులు చేదించారు. చందానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాజులరామారం రోడమేస్త్రి నగర్ కు చెందిన శుభమ్ సింగ్, మహమ్మద్ అన్వర్ మరియూబ్ దర్మేష్ కున్వర్ గా గుర్తించి తేదీ 30.07.2025 నాడు అరెస్టు చేసిన చందానగర్ పోలీస్ వారు తమదైన శైలిలో విచారించగా చందానగర్ లోని గంగారం హనుమాన్ గుడి, హుడా కలనిలోని సాయి బాబా గుడి, మియాపూర్ పరిధిలో ఒక శివాలయంలో దొంగతనాలు చేసినట్లు గుర్తించినారు.శ్రీనివాస్ కుమార్ మియాపూర్ డివిజన్ ఏసిపి ప్రస్తుతం మొత్తం 3 నేరాలు చేసిన ముఠా నుండి బంగారు వెండి వస్తువులతోపాటు ఒక బైక్ ను స్వాదీనం చేసుకొని నిందితులను జైలుకు పంపినారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో నార్కోటిక్ బ్యూరో తనిఖీలు

### బ్యాంకాక్ నుండి వచ్చిన మహిళ అరెస్ట్

### 40 కోట్ల విలువ చేసే 400 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి సీజ్




**రాజేంద్రనగర్, జూలై 30 (ప్రజా జ్యోతి)** బ్యాంకాక్ నుండి వచ్చిన మహిళ వద్ద 40 కోట్ల విలువ చేసే హైడ్రోపోనిక్ గంజాయిని పట్టుకున్న ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో చోటు చేసుకుంది.తెలంగాణ రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల వినియోగం పట్ల సర్కార్ ఉక్కు పాదం మోపుతుంది డ్రగ్స్ విక్రయిస్తూ ఎవరైనా పట్టుబడిన వారి పట్ల కఠినంగా వ్యవహరి స్తుందంటూ పోలీస్ శాఖ సిబ్బందికి కీలక



ఆదేశాలు జారీ చేసింది ఈ నేపథ్యంలోని ఈగల్ టీమ్, టాస్క్ ఫోర్స్, ఎస్ఓటి, నార్కోటి కంట్రోల్ బ్యూరో రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపడు తున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ఎయిర్ పోర్టులు పట్టణంలోని జాతీయ రహదారులపై వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతూ ఎక్కడికక్క డగంజాయి డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకుని కేసు నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలోని బుధవారం రాత్రి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో విస్తృతంగా తనిఖీ చేపట్టింది బ్యాంకాక్ నుండి వచ్చిన మహిళ ప్రయాణికురాలి నుంచి 400 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు అయితే పట్టుబడిన హైడ్రోపోనిక్ గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో 40 కోట్లకు పైగా ఉంటుందని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు అంచనా వేస్తున్నారు.

# రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరగాలి

### శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్





**మహేశ్వరం, జులై 30,(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రజలకు అంతా మంచి జరగాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్ అన్నారు. శ్రవణ మాసం సందర్భంగా బుధవారం నాడు మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ప్రజలు కోరిన కోరికలు భగవంతుడు తీర్చాలని ఆ శివయ్య ని కేఎల్ఆర్ కోరారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీ చార్జింగ్ స్టేషన్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రత్నం





**చేవెళ్ల జూలై 30(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలో డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, కొత్త కాపు రామకృష్ణారెడ్డి ఈవి చార్జింగ్ స్టేషన్ బుధవారం ప్రారంభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి నేత చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయ లక్ష్మీ రమణారెడ్డి, పాల్గొని నూతన చార్జింగ్ స్టేషన్ ను ప్రారంభించారు.ఈవీ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్గారి విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, ధార్మిక పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, గౌండ్ల కృష్ణ గౌడ్, చేగురి ప్రవీణ్ రెడ్డి బీజేవైఎంజిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి పాగా వెంకటేష్, అభిలాష్ అల్లాడ విష్ణు, ఆనంద్, జయసింహారెడ్డి శ్రీతం, శ్రీకాంత్ అఖిల్ కెసిఆర్ తదితరులు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### ఎంపీడీవో విజయ లక్ష్మి





**మోమిన్ పేట్ జులై 28 (ప్రజాజ్యోతి)** విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలి అని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు బుధ వారం మండల కేంద్రంలో నీ ప్రభుత్వ బాలికల పాఠశాల ను సందర్శించారు పాఠశాల ఆవర ణను , కిచెన్ ను స్టోర్ రూమ్ , టాయిలెట్స్ ను పరిశీలించారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అలాగే మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచిం చారు విద్యార్థుల కు మంచిగా చదువు కావాలని చూచించారు . విద్యార్థులు భోజనం చేసేముందు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలి అని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు . పాఠశాల ఆవరణను కిచెన్ ను టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు , ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సదానందం ఎంఈఓ మల్లేశం, ప్రధానోపాధ్యాయుడు నర్సింలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# నాసా పోటీల్లో బహుమతుల పంట పండించిన శ్రీ చైతన్య

**శ్రీ చైతన్య యాజమాన్యం కృషి ఫలితమే ఈ అద్భుత ఫలితాలు**

**శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్**



అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 30 (ప్రజా జ్యోతి) అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ అరుదైన అద్భుత ఫలితాలను ఆవిష్కరిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం. శ్రీ చైతన్య పాఠశాలలో విద్యనభ్యసి స్తున్న విద్యార్థినీ విద్యార్థులు కేవలం చదువులో మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో అవగాహన పెంచుకొని ముందు వరుసలో నిలువా లనే తపనతో శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం సందర్భానుసారంగా విద్యార్థులకు సమాజంలో పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ ముందు వరుసలో నిలుస్తుంది. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యనభ్యసిస్తున్న పాఠశాలకు తమ విద్యార్థులు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చేలా శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం నూతన ఒరవడికి శ్రీకారం చుడుతోంది. నాసా పోటీల్లో పాల్గొని బహుమతుల పంట పండించిన విద్యార్థుల తెలివి తేటలను ఇందుకు ఉదాహరణగా చెప్పుకో వచ్చు. నేషనల్ ఏరోనాటిక్స్ స్పేస్ సెంటర్ అమెరికా వారు నిర్వహించిన నాసా పోటీల్లో శ్రీ చైతన్య పాఠశాల కల్వ బ్రాంచ్ విద్యార్థులు పాల్గొని జాతీయస్థాయిలో మూడవ బహుమతి, రాష్ట్రస్థా యిలో ప్రథమ బహుమతి తో పాటు మరో నలుగురు విద్యార్థులు విజేతలుగా ఎంపికై ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం హయత్ నగర్ లోని శ్రీ చైతన్య ఖల్సా క్యాంపస్ లో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభ కార్యక్రమానికి శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



స్పేస్ సెంటర్లలో మానవ నివాసానికి యోగ్యమైన పరిస్థితుల మీద పరిశోధనలు చేయడం కోసం నాసా వారు ప్రతి సంవత్సరం విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. విద్యార్థులను ఆ దిశగా ఆలోచింపజేసి వారిలో సృజనాత్మకత శాస్త్రీయ దృష్టిని పిల్లల్లో కలిగించడం దీని ఉద్దేశం అన్నారు. అనంతరం ఆర్.ఐ.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రం అనేది ఒక దేశం యొక్క పరిధిలో ఇమిడి ఉండదని, అది ప్రపంచ మానవాళి కళ్యాణాన్ని ఆకాంక్షిస్తుందన్నారు. ఈ దృక్పదాన్ని విద్యార్థులు చిన్ననాటి నుండి అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాసా వారు కొనసాగిస్తున్న ఈ కృషిని అందుకోవడానికి శ్రీ చైతన్య విద్యా సంస్థ యాజమాన్యం కూడా తమ భాగస్వామ్యాన్ని అందిస్తుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులను పోటీలకు సిద్ధం చేస్తుందన్నారు. శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఫలితంగానే ప్రతి సంవత్సరం ఈ అద్భుత ఫలితాలు ఆవిష్కృతం అవుతున్నాయన్నారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల కల్వ బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి జే.కిరణ్మయి మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీ చైతన్య విద్యాసంస్థ పై నమ్మకంతో పిల్లల భవిష్యత్తును తమకు అప్పగించడం జరిగిందన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయ కుండా చదువుతోపాటుగా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా తమ వంతు కృషి చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు రవి, జితేందర్, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, ఏవో శేఖర్, డీన్ ఉమాకాంత్, ఇంచార్జి రాజశేఖర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కాంగ్రెస్ పాదయాత్రను విజయవంతం చేయండి

**పూడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్.**



పూడూరు మండల్ జూలై 30 (ప్రజా జ్యోతి) : జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మరియు ఏసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్రలో పాల్గొంటారని ఈ యొక్క కార్యక్రమాన్ని కోదూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని పూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు సురేందర్ ముదిరాజ్ ఒక ప్రకట నలో తెలిపారు. వీరితోపాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రులు ఎమ్మెల్సీలు రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలు పాల్గొంటారని ఆయన తెలు పడం జరిగింది. ఈనెల 31 మరియు వచ్చే నెల ఒకటి తారీకు వరకు పరిగిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని అలాగే శ్రమదాన కార్యక్రమం ఉంటుందని తెలి పారు. అలాగే పరిగి నియోజక వర్గంలో ఉన్న వివిధ కార్యక్రమ ంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ అధ్యక్షులకు సోషల్ మీడియా మిత్రులకు ఎన్ ఎస్ యు ఐ నాయకులకు దిశనిర్దేశం చేసి పార్టీ కోసం కష్టపడిన వారికి ఫలితం ఖచ్చితంగా ఉంటుందని చెప్పడం జరుగుతుందని అన్నారు. ఇందుకుగాను పూడూరు మండల కేంద్రం నుండి కాంగ్రెస్ కార్యక ర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై పాదయాత్రను విజయవంతం చేయాలని తెలిపారు.

# రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు



కూకట్ పల్లి, జూలై 30 (ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర యాదవ కులం పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ నూతన రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, వారి శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ నూతన సిఐగా సత్యనారాయణ



యాచారం, జూలై 30 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేర రహిత సమాజ నిర్మాణం కోసం పోలీసు వ్యవస్థ కీలకంగా పనిచేస్తుందని నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావలసిన అవసరం ఉందన్నారు. చట్టాన్ని అతిక్రమించి నేరాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అలాంటి వారి పట్ల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు నాయకులు ప్రజలంతా సహకరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు మరింత కృషి చేస్తామన్నారు. కాగా ఇంతకుముందు ఇక్కడ సిఐగా బాధ్యతలు నిర్వర్తించిన కృష్ణంరాజు సైబర్ క్రైమ్ పిఎస్ కు వెళ్లారు. సైబర్ క్రైమ్ పిఎస్ సిఐగా విధులు నిర్వర్తించిన సత్యనారాయణ ఇక్కడికి బదిలీ అయ్యారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన సొసైటీ సీఈవో, ఏఎంసి డైరెక్టర్



**బషీరాబాద్ జూన్ 30 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం నవాంధ్గి సొసైటీ లో మెంబర్షిప్ అయినటువంటి దామర్ చెడ్ గ్రామానికి చెందిన కొనింటి కిష్టప్ప తండ్రి బాలప్ప మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న సొసైటీ సీఈఓ వెంకటయ్య, ఏఎంసీ డైరెక్టర్ కే నరేష్ బుధవారం రోజు సొసైటీ కార్యాలయం నందు కిష్టప్ప కుమారుడైన బాలరాజుకు అంత్యక్రియలకు 4000 రూపాయలకు ఆర్థిక అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి






**కొడంగల్ జులై 30 ప్రజా జ్యోతి న్యూస్ :** పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని పరిగి డిఎస్పి శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొడంగల్ పోలీస్ స్టేషన్ ను డి.ఎస్.పి సందర్శించారు. స్టేషన్ లో రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ జీవి.సత్యనారాయణతో పెండింగ్ కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వానికి తావివ్వకూడదని సిబ్బందికి సూచించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై సూచనలు చేశారు. శాంతియత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ, భద్రతకు సంబంధించి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సుందరీకరణతో చెరువులకు

# పూర్వ వైభవం



**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,జూలై 30 (ప్రజాజ్యోతి):** చెరువుల సుందరీకరణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు తెలియచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న చెరువుల సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పిఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘు నాథ్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో కలిసి నిర్వహి ంచిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోగల చెరువులలో జరుగుతున్న సుందరీకరణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, పనులలో అలసత్వం లేకుండా నిర్ణిత సమయంలో చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, మిగతా చెరువుల అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు గోపిచెరువు,చాకలిచెరువులోకి చేరుతుండటంతో కలుషితం అవుతున్నందున యుద్ధప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక డైవర్షన్ ఏర్పాటుచేసి మురుగునీరు చేరకుండా చూడాలని అందుకు అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి అహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ ఈ శ్రీనివాస్, ఈఈ నారాయణ, డిఈ నళిని, ఎఈ లక్ష్మీ నారాయణ, ఎఈ శ్రీనివాస్, ఎఈ శశాంక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నవాంధ్గి హల్కోడ్ రోడ్డు పనులను సందర్శించిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

**బషీరాబాద్ జులై 30 ప్రజా జ్యోతి** కర్ణాటక సరిహద్దు అయిన నవాంధ్గి హల్కోడ్ రోడ్డుపనులు 1.2 కిలోమీటర్లు,రూపాయలు ఒక కోటి నిధులు మంజూరవడం జరిగింది, ఇట్టి పనులను బుధవారం రోజు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో సొసైటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన ఇట్టి లింక్ రోడ్డుతో ప్రయాణికులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఇటి రోడ్డు పనులు పూర్తయితే హల్కోడ్, నుడిగిందా, జేట్టూర్, పోతుగంటి, వెంకటపూరం, పలు గ్రామాలకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు, హల్కోడ్ బ్రిడ్జి నుండి కర్ణాటక ప్రాంతానికి రోడ్డుకు నిధులు మంజూరు చేసిన కర్ణాటక మంత్రి, నావంధ్గి నుండి హల్కోడ్ బ్రిడ్జి వరకు, తెలంగాణ రాష్ట్రం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని సొసైటీ వైస్ చైర్మన్



అజయ్ ప్రసాద్ అన్నారు. తెలంగాణ కర్ణాటక రోడ్డు పనులు ప్రారంభమైనందుకు ఈ ప్రాంతంలో నిత్యం తిరిగే ప్రజలు సంతోష వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, రియాజ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ పాలనలో గ్రామాలకు త్రాగునీళ్లు,ప్రజా పాలనలో

# గ్రామాలకు మద్యం షాపులు

**బిఆర్ఎస్ పార్టీ ధారూర్ టౌన్ అధ్యక్షులు యాత్ర గౌడ్,**



**ధారూర్ జూలై 30(ప్రజా జ్యోతి)** గత కెసిఆర్ పాలనలో గ్రామాలకు త్రాగునీళ్లు ఇస్తే ప్రస్తుత ప్రజా పాలనలో గ్రామాలకు మద్యం షాపులు, ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయలేక 17నెలల్లోనే ప్రజా వ్యతిరేక తను మూట గట్టు కుట్టుందని బిఆర్ ఎస్ పార్టీ ధారూర్ టౌన్ అధ్యక్షులు యాత్ర గౌడ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు .తెలంగాణ ప్రజలను మత్తులో ముంచి కాలం గడ పాలని కాంగ్రెస్ పార్టీ చూస్తున్నదని ఎద్దేవా చేశారు.కెసిఆర్ పాలనలో ఇంటింటికి తాగునీళ్లు ఇస్తే కాంగ్రెస్ పాలనలో గ్రామ గ్రామానికి వైన్స్ షాపులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .క్యాబినెట్ లో ఇప్పటి నుండి మున్సిపాలిటీ ఒకటి చొప్పున పబ్బులు గ్రామానికి ఒక వైన్స్ పెట్టి రాష్ట్ర ఆదాయాన్ని దండు కోవాలని చూస్తున్న ఆలోచనను విరమించుకోవాలని సూచించారు. ఎన్నికల మేనిఫె స్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మద్యపానం నిషేధిస్తాం అని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక మద్యం పాలసీ చట్ట సవరణ చేయడం ఎంతవరకు సమం జసం అని అన్నారు

ప్రస్తుతం ఉన్న షాపుల లైసెన్సులను ఫీజు 2లక్ష రూపాయలు ఉన్నదాన్ని మూడు లక్షలకు పెంచడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మేనిఫెస్టోలో తెలంగాణ యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక విచ్చలవిడిగా మద్యం విక్రయించి తెలంగాణ యువ తను మద్యం మత్తులో ముంచాలని కుట్ర జరుగుతుందని ఆయన అన్నారు.

# పత్తాలేని రాజీవ్ యువ వికాసం అడ్రస్ ఎక్కడ....?

**తెలంగాణ ఉద్యమకారుడు బాల్ రాజు నాయక్,**



**ధారూర్ జూలై 30(ప్రజా జ్యోతి)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరిట యువకులను ప్రజలను తప్పుదోవ పట్టించి స్థానిక సంస్థల ఎన్ని కలలో గెలవాలని చూస్తుందని తెలంగాణ ఉద్యమ కారుడు బాల్ రాజ్ నాయక్ అన్నారు. నిరుద్యో గులకు రాజీవ్ యువ వికాసం పతకం ద్వారా నిరుద్యోగులకు 4 నుండి 5 లాక్షల వరకు సబ్సిడీ కింద నిధులు మంజూరు చేస్తామని నిరుద్యోగులను తప్పుదోవ పట్టించిందని దరఖాస్తులు తీసుకొని ఇప్పటి వరకు అత్తలేదు పత్తాలేదని అయన అన్నారు.చేవెళ్ల సభలో చెప్పినట్టు గా ఎస్సి,ఎస్టీ లకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంకు 6లాక్షల రూపాయలు ఇవ్వాలని అయన డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం 250 గజల భూమి ఇచ్చినంకనే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలో ఓట్లు అడగాలని ఇవ్వని యెడల అడిగే హక్కు లేదని తెలంగాణా ఉద్యమకారుడు బాల్ రాజ్ నాయక్ అన్నారు.

## ఖేలో ఇండియా శిక్షణ కేంద్రంలో ఖోఖో క్రీడా కొరకు కోచ్ నియామక ధరఖాస్తుకు ఆహ్వానం

**జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎంఏ సత్తర్**



**పరిగి, జూలై 30 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి కేంద్రంలో ఖేలో ఇండియా, ఖోఖో శిక్షణ శిబిరం నిర్వహింప బడుతున్నదని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎంఏ సత్తర్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కేంద్రంను నిర్వహించుటకు కోచ్ (పూర్తిస్థాయిలో) కావలెనని తెలిపారు. క్రీడాకారుల జాతీయ స్పోర్ట్స్ ఫెడరేషన్ వారి ద్వారా గుర్తింపు పొందిన సంస్థల నుండి నిర్వహించబడిన జాతీయస్థాయిలో సీనియర్ నేషనల్/ఖేలో ఇండియా పోటీలలో పాల్గొన్నవారు/ పథకాలు సాధించినవారు జాతీయస్థాయిలో ఆల్ ఇండియా యూని వర్సిటీ పోటీలలో పథకాలు సాధించిన వారు అదేవిధంగా అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నవారు అర్హులు అని తెలియజేశారు. అర్హులైన వారు తమ ఆధార్ కార్డు, ఫోటో కుల ధ్రువపత్రాలు, స్పోర్ట్స్ వపత్రాలు, నేషనల్ స్పోర్ట్స్ రిపోసిటరీ లో రిజిస్టర్ నంబర్లతో జిల్లా యువజన, క్రీడల అధికారికి ఆగస్టు 12, 2025 లోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరడమైనదని తెలిపారు. ఇతర వివరాలకు నంబర్ 9848395708, 9676638201 సంప్రదించాలని తెలిపారు.

## మక్తతాండలో పౌరహక్కుల అవగాహన సదస్సు

**ఆర్ ఐ గోవర్ధన్**



**మోమిన్ పెట్. జులై 30 ప్రజా జ్యోతి )** మోమిన్ పేట్ మండల్ పరిధిలోని మక్కతాండలు ప్రజలకు పౌర హక్కుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని ఆర్ ఐ గోవర్ధన్ అన్నారు ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం ప్రజలకు పౌర హక్కుల సమస్యలను వినియోగించుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మహేందర్ చారి పోలీస్ స్టేషన్ అధికారి వెంకటయ్య మోమిన్ పేటి ఏసి హాస్టల్ వార్డెన్ కాంగ్రెస్ నాయకుల బిల్వానాయక్ గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి పవన్ జయరాం డిప్ల గోపాల్ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కుల్కచర్ల మండలం జులై 30 (ప్రజా జ్యోతి)** కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్లు కులకచర్ల అంగడి బజార్ 13 వ వార్డ్ లో బైరం సోనీ లక్ష్మమ్మ ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోల్సని భీంరెడ్డ ఏఎంసి చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్మాజీ ఎంపీటీసీ ఆనందం డైరెక్టర్ టీ రాంచెంద్రయ్య గారునాగని ఎల్లయ్య భరత్ రెడ్డి మాజీ వార్డ్ మెంబెర్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ బైరం కృష్ణయ్య పోతగాళ్ళ బాలకృష్ణ లొడ్డ గోపాల్ కళ్యాణ్ మురళి దోషి బీమమ్మ మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది

## డ్రై ఐకు ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభించిన

# ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్

### ఇది పెరుగుతున్న ప్రజారోగ్య సమస్య ప్రారంభ దశలోనే నిరోధించాలి జయేష్ రంజన్





**శేరిలింగంపల్లి, జూలై 30 (ప్రజాజ్యోతి):** డిజిటల్ యుగంలో పెరుగుతున్న డ్రై ఐ సమస్యకు సమాధానంగా ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ బుధవారం సాయంత్రం డ్రై ఐ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించింది. ఇది హైదరాబాద్ నగరంలో ఇదివరకెప్పుడూ చూడని విధంగా రూపొందించబడిన తొలి ప్రాజెక్ట్. ఈ కేంద్రాన్ని గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఆంకాలజీ సర్జన్ డాక్టర్ చినబాబు సుంకవల్లి సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సిఈఓ నవేద్ ఆలం ఖాన్ ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరై మాట్లాడుతూ...ప్రస్తుత సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ఇటీవల జరిగినసమీక్షలో, ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని ప్రాంతాలను 'అర్బన్ తెలంగాణ'గా అభివృద్ధి చేయాలన్న దిశగా నిర్ణయం తీసుకున్నాం. హైదరాబాద్ వయస్సు 440 సంవత్సరాలు. ఒకవైపు సికింద్రాబాద్ (బ్రిటీష్ కాలంనాటి) 250 సంవత్సరాల పాతది, మరోవైపు సైబరాబాద్ నూతన టెక్ నగరం. ఈ రెండు విభిన్న ప్రపంచాలను కలిపే మా లక్ష్యం శుద్ధమైన వాతావరణంతో కూడిన నగరం. వాయు కాలుష్యం కన్ను సంబంధిత వ్యాధులకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలో డ్రై ఐను ప్రజారోగ్య సమస్యగా గుర్తించిన ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ కి అభినందనలు. బ్లింక్ బ్రేక్ నో మోర్ స్క్రీన్ టైమ్ వంటి ప్రచారాలు అనుకరణీయమైనవి. ఈ కార్యక్రమంలో ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ తమ సేవా విభాగమైన ప్రిస్టిన్ విజన్ ఫౌండేషన్ ను కూడా ఆవిష్కరించింది. డాక్టర్ సీ. జగదేశ్ రెడ్డి, కార్నియా, కాటరాక్ట్ రెఫ్రాక్టివ్ సర్జన్ మరియు ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ...డ్రై ఐ ఇప్పుడు వయసుతో వచ్చే సమస్య కాదు, ఇది డిజిటల్ యుగం వల్ల వచ్చే జీవనశైలి వ్యాధిగా మారుతోంది. తాజా అధ్యయనాల ప్రకారం, 70% ఐటీ ఉద్యోగులు, 40% పట్టణ యువత ఈ లక్షణాలను చూపిస్తున్నారు. రోజుకు నాలుగు గంటలకంటే ఎక్కువ స్క్రీన్ చూడే టీనేజర్లలో ఈ వ్యాధి రాబోవచ్చు. ఇది సైలెంట్ ఎపిడెమిక్. డాక్టర్ రెడ్డి దీనిని బ్లింక్ క్రైసిస్ అని పేర్కొన్నారు. నవేద్ ఖాన్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 700 హెూంగార్డుల కోసం నిర్వహించిన ఉచిత కన్ను తనిఖీ శిబిరాన్ని ప్రస్తావిస్తూ, ప్రిస్టిన్ ఐ హాస్పిటల్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపిని అణగద్రొక్కాలని చూస్తున్న బిఆర్ఎస్




**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కిని నర్సింహులు**

**హైదరాబాద్ ,జులై30(ప్రజాజ్యోతి) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, అల్లుడు హరీశ్‌రావులు పనికట్టుకొని బనకచర్లను ముందుంచి ప్రాంతీయ విభేదాలు సృష్టించి, భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ఎదగరాదనే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. టిడిపి నాయకులు గ్రామస్థాయి నుంచి సమావేశాలు ఏర్పాటు చేసి, బిఆర్ఎస్ నాయకులు చేసే ప్రచారాలను, స్వార్థంతో చేస్తున్న మోసపూరిత ప్రసంగాలను ప్రజలకు వివరించాలి. బనకచర్లపై రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి, నిర్ణయం వెలువరించిన తర్వాత ఎవరికి అందవలసిన వాటా వారికి రాని నాడు మాట్లాడాలి తప్ప ప్రతి రోజు చెప్పిన అంశం మీద పలుమార్లు అబద్దాలు ఆడడం ఈ కుటుంబానికి అలవాటుగా మారింది. ఆనాడు తెలంగాణ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటులో ప్లేకార్డు పట్టిన జగన్ స్నేహితుడయ్యాడు. కేసీఆర్‌కు టికెట్ ఇచ్చి, టీఆర్ఎస్‌కు ఓట్లు వేయించిన పార్టీ శత్రువైంది. తెలంగాణ రావడానికి ఉపయోగపడిన మహబూబ్‌నగర్ ఎంపీగా కేసీఆర్‌కు తెలుగుదేశం పార్టీ ఓట్లు వేసింది. తెలంగాణలోని అన్ని స్థాయిల నాయకులు బీఆర్ఎస్ నాయకుల మోసాలకు ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులను కోరారు.

## నగరంలో కళాధర్ మరో నూతన స్టోర్ ప్రారంభం



**సోమాజిగూడ,జులై30(ప్రజాజ్యోతి) :** తెలంగాణలో 60 ఏళ్లుగా నమ్మకమైన ఎథ్నిక్ వేర్ బ్రాండ్. కళాధర్ వ్యాపారాన్ని విస్తరిస్తూ తాజాగా నగరంలో కొత్త స్టోర్‌ని ప్రారంభించింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కేవలం రెండు నెలల వ్యవధిలోనే హైదరాబాద్‌లో కళాధర్ రెండు కొత్త స్టోర్‌లను ప్రారంభించిందన్నారు. నూతన స్టోర్ చాలా ప్రత్యేకమైనది ఎందుకంటే దీన్ని పూర్తిగా రెడీమేడ్ ఎథ్నిక్ ఫ్యాషన్ కోసమే కేటాయించారన్నారు. ఈ స్టోర్‌లో, రెడీమేడ్ సల్వార్ సూట్లు అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా, పలు స్టైల్స్, అన్ని సైజుల్లో లభించే డిజైనర్ బ్లౌజ్‌లు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పిల్లల కోసం ఇంట్లోనే డిజైన్ చేసిన, రంగురంగుల ప్రత్యేక దుస్తుల కలెక్షన్ కూడా ఉంది. నేటి ఆధునిక, బిజీ లైఫ్‌స్టైల్‌తో ఉన్న కొనుగోలుదారులకు,

ఈ స్టోర్ ఎంతో సౌలభ్యంగాఉంటుంది. ఇది సంప్రదాయాన్ని, స్టైల్‌ను ఒకేచోట కలగలిపి, ఎవరినైనా ఆకట్టుకునే దుస్తులను అందిస్తుందన్నారు. ఇందులో ప్రత్యేకంగా ఎంపిక చేసిన రెడీమేడ్ కలెక్షన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. నేడు, కళాధర్ బ్రాండ్‌కు నాయకత్వం వహిస్తున్నది రెండో తరం వ్యాపారవేత్త అయిన కళాధర్ రచబతుని అని అన్నారు. కళాధర్ ప్రయాణం 60 ఏళ్ల క్రితం ఒక చిన్న పల్లెటూరులో మొదలైందని అన్నారు.

కళాధర్ ప్రస్తుతం హైదరాబాద్, వరంగల్‌లో 10 కి పైగా స్టోర్‌లను నడుపుతోందన్నారు. వెబ్‌సైట్, వీడియో కాల్ షాపింగ్ ఎంపికల ద్వారా డిజిటల్ రంగంలోనూ తమ ఉనికిని పెంచుకుంటోందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

### రేషన్ కార్డుల పంపిణీ అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట జూన్ 30 ( ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మాట తప్పేది లేదు మడమ తిప్పేది లేదు అని అన్నారు కేశంపేట బుధవారం మండల కేంద్రంలోని వేముల నర్వ పొట్టోని కూడా కొత్తపేట అల్వాల కేశంపేట సుందరాపురం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల పనులు నిర్వహించారు కేశంపేట లోని అశోక్ రెడ్డి ఫంక్షన్ హాల్లో కొత్తరేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సన్న బియ్యం పంపిణీ రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవే కాకుండా ఇంకెన్నో మంచి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనలో కూడా పేద ప్రజలకు రేషన్ కార్డుల పంపిణీ చేసిన పాపాన పోలేదని ఆయన ఎద్దేవా చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పరిపాలన చేసి ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన చేసి కూడబెట్టుకున్నారే తప్ప ప్రజలకు వరగా పెట్టింది ఏం లేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చూసి ఈర్ష పడుతుర్రు అంతే కాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రజలకు ఏవో సాకులు చెప్పి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు ప్రజలు వారి మాటలు ఎప్పుడు నమ్మరని ప్రజలకు ఏ ప్రభుత్వం మేలు చేసిందో ఏ ప్రభుత్వం మేలు చేయలేదు ప్రజలకు తెలుసు రాబోయే ఎలక్షన్లలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి మంచి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డిని కేశంపేట మండల కేంద్రానికి తీసుకువచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ ఎమ్మార్వో అజామలీ ఎంపీడీవో కృష్ణయ్య సీఐ నరహరి ఆర్ ఐ నివేదిత ఏఎంసి డైరెక్టర్ భాస్కర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వరప్ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం మాజీ సర్పంచ్ యానం శ్రీధర్ రెడ్డి లంకాల సురేష్ రెడ్డి కరుణాకర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ కాంగ్రెస్ రావుల పెంటయ్య నర్సింలు అభి సుందరయ్య సైదా పర్వతాలు మహిళా పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి అనసూయమ్మ తోపాటు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో భవాని నర్సింగ్ హోమ్ ప్రారంభం



### ప్రారంభించిన మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి

### నర్సింగ్ హోమ్, అరుష ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

**యాచారం, జూలై 30 (ప్రజాజ్యోతి):** పేద ప్రజల వైద్య ఆరోగ్య సేవలకు అనుగుణంగా భవాని నర్సింగ్ హోమ్ ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నూతనంగా నెలకొల్పిన భవాని నర్సింగ్ హోమ్ ను శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రి నిర్వహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ముందుండాలన్నారు. వైద్య సేవలతో ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఆస్పత్రులు వ్యాపారమే ప్రధాన ధ్యేయంగా కాకుండా మానవతా దృక్పథంతో వైద్య సేవలను అందించాలని అన్నారు. హస్తినాపురం అరుష ఆసుపత్రి, నర్సింగ్ హోమ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. వైద్య శిబిరంలో దాదాపు 100 మంది వరకు సాధారణ జబ్బులకు వైద్య పరీక్షలు చేయించుకున్నారని వారందరికీ ఉచిత మందులు అందజేసినట్లు నిర్వాహకులు బిక్షపతి చెప్పారు. కార్యక్రమంలో నిర్వాహకులు బిక్షపతి, ప్రణీత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిమితకాల ఆఫర్లను ప్రకటించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్.




**సోమాజిగూడ,జులై30(ప్రజాజ్యోతి) :** పవిత్రమైన వరలక్ష్మీ పండుగను పునస్కరించుకొని పండుగ వేడుకల నేపథ్యంలో ఆలోచనాత్మకంగా రూపొంది ంచబడిన నూరుశాతం ప్రామాణికమైన ఆఫర్ లను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అందిస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పండుగలో భాగంగా అన్ని బంగా రం, అన్ కట్ వజ్రాలు మరియు రత్నాభరణాల తరుగు ఛార్జీలపై 30 శాతం ఫ్లాట్ తగ్గింపును వినియోగదారులు పొందవచ్చని అన్నారు. అదనంగా, వజ్రాల విలువపై 30%వరకు తగ్గింపును అందిస్తోం దని అన్నారు. వచ్చే నెల ఆగస్టు 8వ తేదీ వరకు ఈ ఆఫర్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇట్టి ఆఫర్లపై నియమ నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయన్నారు. నూరు శాతం హెచ్ యు ఐ డి ధృవీకరణతో, పూర్తి ప్రామాణికత మరియు ట్రేస బిలిటీని నిర్ధారిస్తుందన్నారు. ప్రతి ఆభరణం కఠినమైన 28 పాయింట్ల నాణ్యత తనిఖీలకు లోనవుతుంది మరియు ప్రతి కొనుగోలుకు ఒక సంవత్సరం ఉచిత బీమా మద్దతు ఉంటుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని షోరూమ్ లలో మీ నగలకు జీవితకాల ఉచిత నిర్వహణ లభిస్తుందన్నారు. అలాగే వినియోగదారులు తమపాతబంగారం మరియు వజ్రాలు మార్పిడి చేసుకున్నప్పుడు నూరుశాతం విలువ లభిస్తుందనే హామీ ఇస్తారన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతకు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బలంగా కట్టుబడి ఉందని, మలబార్ గ్రూపు తమ లాభాలలో 5శాతం విద్య, ఆరోగ్య సంరక్షణ, గృహనిర్మాణం, పర్యావరణ పరిరక్షణ, ఆకలి నిర్మూలన మరియు మహిళా సాధికారత కార్యక్రమాలకు కేటాయించడం ద్వారా సమాజంలో స్థిరత్వ స్థాపన తమ వ్యాపాం నైతికతలో ప్రధానాంశంగా భావిస్తుందన్నారు.

# పేదవారికి ఆ కుటుంబం ఉచిత శస్త్రచికిత్సలు, వైద్య సహాయం..

**20 సంవత్సరాల నుండి పలు సేవా కార్యక్రమాలు**

**పిల్లలను ఒప్పిస్తూ సమాజ సేవ చేస్తున్న దంపతులు..**

**2005 వ సంవత్సరంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు..**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలో సైతం వీరి ట్రస్ట్ గురించి పలువురు చర్చించుకోవడం గమనార్హం..**









**జవహర్ నగర్, జులై 30 ( ప్రజా జ్యోతి):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని పలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏ కార్యక్రమం చేయాలన్నా డబ్బులతో కూడుకున్న పని అయినప్పటికీ తాము పది మందికి ఆదర్శంగా ఉండాలని ఉద్దేశంతో గత 20 సంవత్సరాల నుండే పలు సేవా, సంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ ఆ కుటుంబం పదిమందికి కాదు వేల మందికి ఆదర్శంగా నిలుస్తూ వస్తుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్పేట్ మండలం సమీపంలోని జెగ్గంగూడ గ్రామ వాస్తవ్యులైన మనీగండ్ల కిష్టయ్య గుప్తా తమ కుటుంబం 20 సంవత్సరాల నుండి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తల్లిదండ్రులకు తాము ఏడుగురు కుమారులు, ఏడుగురు కుమార్తెలు సంతానం అన్నారు. తాను మా కుటుంబంలో 14 వ సంతానం అన్నారు. తనకు 17 సంవత్సరంలోనే జెగ్గంగూడ వాస్తవ్యులైన కొవ్వూరి విశ్వనాథం, కొవ్వూరి పెంటవ్వ మూడవ కూతురైన వీరమనితో వివాహం జరిగిందన్నారు. తనకు నలుగురు కుమారులు అని వారికి పెండ్లిలు చేయడం జరిగిందన్నారు వారి సంతానం తో కలిసి మొత్తం 18 మంది ప్రస్తుతం ఉమ్మడి కుటుంబం గానే ఉన్నామన్నారు. ప్రస్తుతం మాది ఉమ్మడి కుటుంబం గనే కొనసాగుతుందని అందరూ ఆత్మీయతలతో కూడి ఆదర్శ కుటుంబంగా నిలుస్తుందని ఇటీవల తమ గ్రామ పంచాయతీ నుండి గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు కలిసి ఉత్తమ ఆదర్శ కుటుంబంగ పురస్కారాన్ని అందించారన్నారు. మేము రైస్ మిల్, కిరాణా షాప్, ఆటోమొబైల్స్ వివిధ వ్యాపారాలలో రాణిస్తున్నామని చిన్ననాటి నుండే మేము కష్టపడి పైకి వచ్చామని, మా పెద్దలు సేవా కార్యక్రమాలలో పాల్గొనగా 2005 వ సంవత్సరంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఉచిత వివాహాల చారిటబుల్ ట్రస్టును అనే సంస్థను 2005 సంవత్సరంలో స్థాపించడం జరిగిందనరు. ఈ సంస్థ 15 మంది సభ్యులతో ప్రారంభమై, ఈ 15 మంది సభ్యులు ఒక్కొక్కరు 1100 రూపాయలు చొప్పున నిధులను సమకూర్చి అప్పుడు రత్నాలయం ప్రస్తుతం ( శామీర్పేట్ ) వేదికగా సిద్దిపేటకు చెందిన ఆరుగురు జంటలకు ఉచిత వివాహాలు జరిపించడం జరిగిందన్నారు. 2006 వరకు తమ సంస్థలో 15 మంది సభ్యులు నుండి 60 మంది సభ్యుల వరకు సభ్యత్వం పెరిగిందన్నారు. 60 మంది సభ్యులు ఒక్కొక్కరు 600 రూపాయలు చొప్పున నిధిని ఏర్పాటు చేసుకొని పెద్దల సలహా ప్రకారం 2006, 2007 సంవత్సరంలో కూడా లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణం వేదికగా 20 ఉచిత వివాహాలు జరిపించడం జరిగిందన్నారు. మా సభ్యత్వలు 60 మంది నుండి 140 మందికి పెరిగిందని తెలిపారు. 2007 నుండి 2017 వరకు 350 ఉచిత వివాహాలు జరిపించామన్నారు. ఇప్పటివరకు 350 వివాహాలు జరిపించడం జరిగిందని, ఈ వివాహంలోని జంటలకు పుస్తె, మట్టెలు, వెండి జంధ్యలు, చెంబు, తాంబూలం, పరదా, జంపకాన, పెళ్లి పీటలు, ఒక కురిచి, ఓడి బియ్యం సామాగ్రి తో పాటు తదితర వస్తువులను అందజేయడంతో పాటు 300 మందికి భోజనాలు ఏర్పాటు చేస్తున్నామని సంస్థ చైర్మన్ మనీగండ్ల కిష్టయ్య గుప్త తెలిపారు. వీరి గురించి చుట్టుపక్కల కాకుండా పలు జిల్లాలో సైతం వీరి శ్రీ కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ గురించి పలువురు చర్చించుకోవడం గమనహర్హం.













**అరుగుదుగా లభించే ఏక బిల్వం మొక్కల పంపిణీ..**

దేశంలోనే అరుదుగా లభించే ఏకై బిల్వం మొక్కలను పంపిణీ చేస్తూ ఉంటారు. మొక్కలను అందుకున్న వారిలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మత్రి ఈటెల రాజేందర్, చేర్యాలకు చెందిన ఎమ్మెల్సీ రాజలింగం గౌడ్, ఎమ్మెల్యే సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, వీరితోపాటు మరికొంతమంది పోలీస్ అధికారులు ఉన్నారు. వీరు గత నాలుగు సంవత్సరాల నుండి ఈ మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కాశీలో కూడా తిలబండేశ్వర్ దేవాలయంలో, నైమిశారణ్యం సాయిబాబా దేవాలయంలో, శ్రీశైలం దేవస్థానంలో, వనములో బాసర ఆర్యవైశ్య సంఘం ఆవరణంలో ఏకబిల్వం మొక్కలను నాటామని తెలిపారు. ఇంకా తనను ఎవరైనా కోరితే వారికి ఉచితంగా ఈ మొక్కలను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తన అక్కగారైన శ్రీమతి చింతల జానమ్మ తాను కొన్ని ఏళ్ల క్రితం తుర్కపల్లి నుండి ఆరు కిలోమీటర్ల దూరంలో 42 ఎకరాల గుట్టలు కొన్నామని దానిలో మూడు ఎకరాల స్థలంలో కోటిలింగాల గుడి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నమని తెలిపారు. ఈ ధార్మిక కార్యక్రమాలు చేస్తున్న శ్రీ మనీగండ్ల కిష్టయ్య గుప్తా ధార్మిక లోకంలో ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని వాసవి కిరణాలు ఆశిస్తున్నట్లు వాసవి సభ్యులు తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే ధ్యేయంతో, అనేకమంది జీవితాలలో వెలుగులు నింపిన మనీగండ్ల కిష్టయ్య గుప్తా ప్రయత్నాలను పాఠకులకు పరిచయం చేస్తున్నాం:

**సామాజిక మరియు సాంస్కృతిక సేవలు:**

350 కి పైగా ఉచిత పెళ్లిళ్లు నిర్వహించారు, ఒక్కో వివాహానికి ఆయే మొత్తం కర్చు సమకూర్చారు, సామూహికంగా కాకుండా ఒక్కొక్క వివాహం ఒక ఒక్కరోజు జరిపించడం జరిగింది. పేద కుటుంబాలకు ఉచితంగా సహాయం చేయడం ద్వారా, వారి జీవితాల్లో మేలు కలిగింది. ఇవి అరుదుగా లభించే మొక్కలు, శివునికి అత్యంత ప్రీతికరమైనవి 10,000కి పైగా ఏకబిల్వం మొక్కలు ఉచితంగా అందించడం జరిగింది.

వేద సంప్రదాయాలను కాపాడే ప్రయత్నంగా 100 కి పైగా ఉపనయన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రభుత్వం 108 సేవలను ప్రారంభించక ముందే ఉచిత అంబులెన్స్ సేవలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే విధంగా అంబులెన్స్ సేవలను అందించారు. దివ్యాంగుల కోసం అనేక వీల్ చైర్లను విరాళంగా వివిధ ప్రదేశాలలో దివ్యాంగులకు అందించారు.

**ఉచిత కంటి శస్త్రచికిత్సలు మరియు సేవలు:**

సుమారు 100 పైగా కంటి సమస్యలతో బాధపడే వారికి ఉచిత శస్త్రచికిత్సలు మరియు వైద్య సహాయం అందించారు.

ధ్వజస్థంబాల స్థాపనకు కృషి: పలు దేవాలయాలకు పవిత్ర ధ్వజస్తంబాలకు స్థాపనకు పూర్తిస్థాయిలో విరాళాలను అందించారు.

కడు బీద స్థితిలో ఉన్న ప్రజలను గుర్తించి వారికి అవసరమైన ఇంట్లో అవసరాలకు కిరాణా సామగ్రి, చలికాలం వచ్చిందంటే దుప్పట్లు, స్కూలుకు వెళ్లే పిల్లల పుస్తకాలు కొనే పరిస్థితిలో లేని వారిని గుర్తించి వారికి పుస్తకాలు తదితర అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు.

**గొప్ప ఆధ్యాత్మిక అర్పణ, ఒక కోటి శివలింగాల తయారీ:**

మట్టితో చేతితో తయారు చేసిన సుమారు ఒక కోటి శివలింగాలను కాశికి అనేక సార్లు తరలించి వాటి ప్రతిష్ఠ కి సహకారం చేశారు.

ఒకవైపు సమాజం కోసం ఇన్ని పనులు చేస్తూనే ఉమ్మడి కుటుంబం గా ఉన్న వీరిని వీరిని పదిమంది ఆదర్శంగా తీసుకోవాలని కోరుకుంటూ గ్రామ పెద్దలు అందరు కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో "ఉత్తమ సమష్టి కుటుంబ అవార్డు" అందజేశారు. మన సంస్కృతిని, కుటుంబ విలువలను నిలబెట్టే ఘనతకు గుర్తింపుగా ఇప్పటికీ ఎప్పటికీ ఈ కుటుంబం నిలుస్తోంది.